CS (MAIN) EXAM, 2010

No. 310

D-DTN-K-UFB

# TELUGU
## Paper II
## (Literature)

*Time Allowed : Three Hours* | *Maximum Marks : 300*

---

*INSTRUCTIONS*

***Candidates should attempt questions 1 and 5 which are compulsory, and any THREE of the remaining questions, selecting at least ONE question from each Section.***

***The number of marks carried by each question is indicated at the end of the question.***

***Answers must be written in TELUGU.***

---

## SECTION A

1. ఈ క్రింది ప్రశ్నలలో మూడింటికి అడిగిన పద్ధతిలో మీ అభిప్రాయాలను సహేతుకంగా వివరించండి : *20×3=60*

(a) పాత్రమనస్తత్వానుగుణ (Psychological) దృక్పథంతో విమర్శించండి.

ద్రోపది బంధురం బయిన కొమ్ముడి గ్రమ్మనవిడ్చి,
వెంద్రుకల్
దావల చేతఁబూని, యసితచ్ఛవిఁబొల్చుమహా భుజంగమో
నావిల సిల్లివ్రేలగ, మనంబునఁబొంగువిషాదరోషముల్
గావగలేక భాష్పములుగ్రమ్మగ, దిగ్గున లేచియార్తయై

(b) కళాసౌందర్య, ధ్వని (Aesthetic) దృక్పథంలో విమర్శించండి :

స్వాధ్యాయమెన్నండుఁజదువంగఁబోయెకుండ ?
    బోలునే చదువంగఁబోయెననుట ?
తెల్లవాఱగనీటఁదీర్థమాడక యుండ
    ననురూపమే తీర్థమాడెననుట ?
సమయానుకూలత సంధ్యావార్వక యుండ
    వైదగ్ధియే సంధ్యేవార్చె ననుట ?
తఱితోడనగ్నిహోత్రము వేల్వకుండగ
    విజ్ఞాన సరణియే వేల్చెననుట ?

కల్లలాడంగ ఫలమేమి కలిగెనీకు ?
మాటిమాటికి నేను నీమాటనమ్మి
యరసిరక్షింపనేరకయనుఁగుగొడుకు
భ్రష్టుఁజేసితినేమి చెప్పంగఁగలదు ?

(c) సామాజిక (Sociological) దృక్పథంతో విమర్శించండి :

నీ రెత్తువేళ నీరెత్తుఁబాదుపా
    దునకుఁగాలువలుపొందగ, నమర్చి,
త్రవ్వటంబుల తఱిఁద్రవ్వటంబులువెట్టుఁ
    దగినట్టికఱ్ఱుగుద్దలిగడించి,
యెరువుఁజల్లెడువేళనెరవుఁజల్లు, గతాభి
    మానుడైగంపలఁదాన తెచ్చి,

యంట్లొత్తుపదనున నంట్లొత్తు, నెలమిఁగా
　　న్పించు లేఁగొమ్మలు వంచివంచి,
నారువోయంగవలయుచో నారు వోయుఁ,
గొమ్మనాటంగఁ దగునెడఁగొమ్మనాటు,
నొకటివిసువక, యంత కంతను హెచ్చు
హాళితోడను శాలీనుడవిరతంబు

(d) సైద్ధాంతిక (Ideological) దృక్పథంతో విమర్శించండి :

వంచనగాదె దివ్యక్షేత్రపతులలో
　　మంత్రార్థకృత్యములొంనియున్న ?
నపకీర్తిగాదె లోకా లోకములయందు
　　వత్సరోత్సవములు వదలియున్న ?
నగుబాటుగాదె యన్యమతస్థజనులలో
　　నిజదాసకోటిమన్నింపకున్నఁ ?
బరిపాటిగాదెయల్పజ్ఞానమతులలో
　　దేవతామహిమంబుఁదెలుపకున్న ?
నేఁటిదా నీప్రతిష్ఠవర్ధించిచూడఁ
బాడిదప్పినబలు నిందపాలుగావె ?
చిత్రచిత్రప్రభావ, దాక్షిణ్యభావ,
హతవిమతజీవ, శ్రీకాకుళాంధ్రదేవ !

2. 'తిక్కన నానారసాభ్యుదయోల్లాస' ఎట్లు ? మీ పాఠ్యాంశం ఆధారంగా వివరించండి. 60

3. 'నానారుచి రార్థ సూక్తినిధి నన్నయ్య' ఎట్లు ? మీ పాఠ్యాంశం ఆధారంగా వివరించండి. 60

4. గుణనిధీ తల్లి సోమిదమ్మ పాత్రచిత్రణలో శ్రీనాథుడు పాటించిన రచనా రీతిని వివరించండి. 60

## SECTION B

5. క్రింది ప్రశ్నలలో మూడింటికి అడిగిన పద్ధతిలో మీ అభిప్రాయాలను సహేతుకంగా వివరించండి. *20×3=60*

(a) చారిత్రక-సామాజిక (Historical and Sociological) దృక్పథంతో విమర్శించండి.

"వేగిరాజ్యపు పల్లెవీథుల జెడుగుళ్ళ
    రిపులగవ్వించు నేరుపులు తెలిసి
ఎగురుగోడీబిళ్ళసొగసులో రిపుల శిర
    స్సుల బంతులాడుశిక్షలకుడాసి
చెర్రాడి యుప్పు తెచ్చిన నాడె శాత్రవ
    వ్యూహముల్ పగిలించునొరవుగరచి
కోతికొమ్మచ్చిలో గోటగోడలకెగ
    బ్రాకి లఘించు చంక్రమణమెరిగి
తెనుగు లంతప్లెయవినేర్చుకొనెయ ముందు
రెన్నగాదెల్లు తల్లులుమున్నశౌర్య
రసమొడిచి యుగ్గుపాలతో రంగరించి
బొడ్డు కోయని కూనకే పోయుదురట."

(b) కళాసౌందర్య (Aesthetic) దృక్పథంతో విమర్శించండి :

దర్శింపగలవు గౌతమబుద్ధదేవుని
    ప్రాచీన భరత శిల్పంబునందు
సాధింపఁగల వహింసామంత్రరాజం బు
    శాక్యసింహునికాలిజాడలయందు

తెలిసికోఁగలవు బౌద్ధుల సాహితీసేవ
    అమరసింహుని కవిత్వమునయందు
వీక్షింపగలవు కపిలవస్తు నగరంబు
    నాశనదేవ్యధీనంబు నందు
రెండువేలేండ్లు క్రింద నిద్రించుచున్న
మౌర్యరాజుల విపుల సామ్రాజ్య చరిత
మేకరువుపెట్టు ప్రకృతి యందాకళించి
వెచ్చవెచ్చనికన్నీరు విడువగలవు

(c) మనస్తత్వానుగుణ (Psychological) దృక్పథంతో విమర్శించండి :

గగనమంతానిండి
పొగ లాగుక్రమ్మి-
బహుళపంచమిజ్యోత్స్న
భయపెట్టునన్ను !
ఆకాశపు టెడారి
నంతటా, అకట !
ఈరేయి రేగింది
ఇసుక తుఫాను !
గాలిలోకనరాని
గడుసుదయ్యాలు
భూ దివమ్ముల మధ్య
ఈదు తున్నాయి !
నోరెత్తి, హోరెత్తి

నోగులు సాగరము !
కరికళేబరములా
కదలదు కొండ !
ఆకాశపు టెడారి
లోకాళ్ళుతెగిన
ఒంటరిఒంటెలా
గుంది జాబిల్లి !
విశ్వమంతానిండి,
వెలిబ్బూదివలె —
బహుళ పంచమిజ్యోత్స్న
భయపెట్టునన్ను !

(d) సైద్ధాంతిక (Ideological) దృక్పథంతో విమర్శించండి :

నీపయిన్ ఒకఘోరభారము
మోపగా వచ్చితిని చెల్లీ
పాలముంతవొ నీటముంతవొ
బాధ్యతనుగమనించి తల్లీ

నిన్నురాయలు కన్నులందున
నిలిపినందుకు పరితపించను
కానిదేశమ్మును తృణమ్మటు
కాలద్రోయుట ఎట్లుసైతును ?

దేశమొకదెస నీవు ఒకదెస
తేల్చుకొనుమెయ్యదిఘనమ్మో
వ్యక్తి సంఘములందు ఎయ్యది
ప్రథమ గణ్యమొ చెప్పవమ్మో !

6. 'భావకవిత్వ ఉద్యమానికి ఆద్యుడు కృష్ణ శాస్త్రి' 'కృష్ణపక్షం' ఆధారంగా వివరించండి. *60*

7. పూర్వాంధ్రవైభవమునుగూర్చి విశ్వనాథనారి భావనలను 'వేంగీక్షేత్రము' ఆధారంగా నిరూపించండి. *60*

8. 'శారదలేఖలు సామాజిక పరిస్థితులకు దర్పణాలు' వివరించుము. *60*